వారికి కలుగచేయటం. పుణ్యాత్మల ఎదురుగా ఎప్పుడైనా విరోధి ఆత్మ వస్తే, ఈ ఆత్మ సహనశక్తితో వంచిత ఆత్మ అనే దృష్టితో వారిని చూస్తారు మరియు తమ పుణ్యాన్ని పెట్టుబడిగా పెట్టి, శుభ భావన ద్వారా, శ్రేష్ఠ సంకల్పం ద్వారా ఆ ఆత్మకు సహనశక్తినిచ్చే సహయోగి ఆత్మగా అవుతారు. వారి కొరకు అదే పుణ్యకార్యం. పుణ్యాత్మలు సదా స్వయాన్ని దాత యొక్క సంతానంగా ఇచ్చేవారిగా భావిస్తారు. ఏ ఆత్మ ద్వారా అయినా కానీ అల్పకాలిక ప్రాప్తి తీసుకోవాలనే కామనకు అతీతంగా ఉంటారు. ఈ ఆత్మ కొంత ఇస్తే నేను ఇస్తాను, వీరు కొంచెం చేస్తే నేను కూడా చేస్తాను... ఇలా హద్దులోని కామన పెట్టుకోరు. దాత పిల్లలై సర్వులకు స్నేహం, సహయోగం, శక్తినిచ్చే పుణ్యాత్మలుగా ఉంటారు. పుణ్యాత్మ ఎప్పుడూ కూడా తన పుణ్యానికి బదులుగా ప్రశంసను పొందాలనే కామన పెట్టుకోరు. ఎందుకంటే పుణ్యాత్మకు తెలుసు - హద్దులోని ఈ ప్రశంసను స్వీకరించటం అంటే సదాకాలిక ప్రాప్తి నుండి వంచితం అవ్వటం అని. అందువలన వారు సదా ఇవ్వటంలో సాగరుని సమానంగా సంపన్నంగా ఉంటారు. పుణ్యాత్మ సదా తన మాట ద్వారా ఇతరులను సంతోషంలో, బాబా యొక్క స్నేహంలో, అతీంద్రియ సుఖంలో ఉండే ఆత్మిక ఆనందమయ జీవితాన్ని అనుభవం చేయిస్తారు. వారి యొక్క ప్రతి మాట సంతోషం యొక్క ఆహారంగా ఉంటుంది. పుణ్యాత్మ యొక్క ప్రతి కర్మ సర్వాత్మల పట్ల సదా సహయోగాన్ని ప్రాప్తింప చేసేవిధంగాఉంటుంది. పుణ్యాత్మలైన వీరి కర్మ చూసి సదా ముందుకి ఎగరాలనే సహయోగం ప్రాప్తిస్తుంది అని ప్రతి ఆత్మ అనుభవం చేసుకుంటుంది. పుణ్యాత్మల యొక్క లక్షణాలు అర్థమయ్యాయా? కనుక సదా ఇటువంటి పుణ్యాత్మగా అవ్వండి. అంటే శ్రేష్ఠ బ్రాహ్మణ జీవితం యొక్క ప్రత్యక్ష స్వరూపం అవ్వండి. పవిత్ర ప్రవృత్తి గల పుణ్యాత్మలు అవ్వండి. అప్పుడే ఇటువంటి పుణ్యాత్మల యొక్క ప్రభావంతో పాపం యొక్క నామరూపాలు సమాప్తం అయిపోతాయి. మంచిది.

ఈవిధంగా సదా ప్రతి సంకల్పం ద్వారా పుణ్యం చేసేవారికి, పుణ్యాత్మలకు, సదా ఒక మాట యొక్క పరివర్తన ద్వారా ఎగిరేకళలోకి వెళ్ళేవారికి, సదా దాత యొక్క పిల్లలై అందరికీ ఇచ్చేటటువంటి విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగం - మజా దృశ్యాల యుగం ....... 17-5-83

రాజులకి రాజుగా తయారుచేసేవారు. నిశ్చింతాచక్రవర్తి, భాగ్యవాన్ పిల్లలతో బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన చిన్న నిశ్చింత చక్రవర్తుల సభను చూస్తున్నారు. సంగమ యుగంలోనే ఇంత ఉన్నతోన్నతమైన చక్రవర్తుల సభ ఉంటుంది. ఏ యుగంలోను ఇంతమంది చక్రవర్తుల సభ ఉండదు. ఈ సమయంలోనే నిశ్చింతా చక్రవర్తుల సభ ఉంటుంది. ఈ సమయంలోనే నిశ్చింత చక్రవర్తుల సభ లేదా స్వరాజ్యాధికారుల సభను చూస్తున్నారు. చిన్నవారు, పెద్దవారు అందరూ ఇది తెలుసుకుని మరియు అంగీకరించి నడుస్తున్నారు మేము ఈ శరీరానికి యజమానులం, శుద్ధ ఆత్మలం అని. ఆత్మ ఎవరు? యజమాని. స్వరాజ్యాధికారి. చిన్నవారు కూడా మేము చక్రవర్తులం అని అంగీకరిస్తున్నారు కదా! అంటే చక్రవర్తుల సభ స్వరాజ్య సభ


Created by Universal Document Converter

ఎంత పెద్దది. మరియు చక్రవర్తులకు చక్రవర్తిగా, రాజులకు రాజుగా తయారుచేసేవారు. వర్తమాన రాజుల నుండి భవిష్యరాజులుగా తయారయ్యే వారు. ఇటువంటి రాజులైన పిల్లలను చూసి లేదా నిశ్చింత చక్రవర్తులను చూసి ఎంతగా సంతోషిస్తున్నారు. మొత్తం కల్పంలో లక్షలమంది చక్రవర్తి పిల్లలు ఉండే తండ్రి ఎవరైనా ఉంటారా? ఎవరినైనా అడిగితే ఏమి చెప్తారు? చిన్న పిల్లవాడు కూడా చెప్తాడు నేను లక్ష్మీనారాయణులుగా తయారవుతాను అని. పిల్లలందరూ అలా భావిస్తున్నారు కదా! అటువంటి తండ్రికి రాజులైన పిల్లలపై ఎంత గారం ఉంటుంది? మీ అందరికీ ఇదే ఈశ్వరీయ నషా ఉంది కదా మేము రాజ్య కుటుంబంలోని వారం అని. రాజవంశీయులేనా? ఈరోజు బాప్‌దాదా ఒక్కొక్క పిల్లవాడిని చూస్తున్నారు. బాబాకి ఎంతమంది భాగ్యవంతులైన పిల్లలు ఉన్నారు? ప్రతీ ఒక్కరూ భాగ్యవంతులే. దానితో పాటు సమయం యొక్క సహయోగం కూడా ఉంది. ఎందుకంటే ఈ సంగమయుగం ఎంత చిన్న యుగమో అంతంత విశేషతలతో నిండి ఉంది. సంగమయుగంలో లభించే ప్రాప్తులు ఇంకే యుగంలోనూ లభించవు. సంగమయుగం అంటేనే మజా దృశ్యాల యుగం. మజాలే మజాలు. మజాగా ఉందా? తింటున్నా కానీ బాబాతో పాటూ మజాగా తినండి. నడిచినా కానీ భాగ్యవిధాత చేయి పట్టుకుని నడవండి. జ్ఞానామృతం త్రాగితే బాబాతో పాటూ త్రాగండి. కర్మ చేస్తే చేసిచేయించే బాబాను తోడుగా భావించి నిమిత్తంగా అయ్యి చేయండి. నిద్రపోతున్నా కానీ స్మృతి అనే ఒడిలో నిద్రపోండి. లేచిన వెంటనే బాబాతో ఆత్మిక సంభాషణ చేయండి. మొత్తం దినచర్యలో బాబా మరియు మీరు ఉండాలి. బాబా ఉంటే పాపం ఉండదు. అప్పుడు ఏమవుతుంది? మజయే మజాగా ఉంటుంది కదా! బాప్‌దాదా చూస్తున్నారు పిల్లలందరూ మజాలో ఉంటున్నారు. ఈ చిన్న జన్మ తీసుకున్నదే మజాలు జరుపుకోవటానికి. తినండి, త్రాగండి కానీ స్మృతి యొక్క ధర్మం మరియు ధారణ యొక్క మజాలో ఉండండి. జన్మ యొక్క లక్ష్యమే మజాలో ఉండటం. మరియు మొత్తం విశ్వాన్ని మజాల ప్రపంచంగా తయారుచేయండి. అంటే ఉదయం నుండి రాత్రి వరకూ మజా దృశ్యాలలో ఉంటున్నారు కదా? నిశ్చింతాచక్రవర్తుల యొక్క సభను చూసారు. ప్రతీ ఒక్కరూ చక్రవర్తి స్మృతి మజాలో బాబా యొక్క హృదయ సింహాసనాధికారిగా స్మృతి తిలకధారులుగా ఉన్నారు. ఈరోజు కలుసుకునే రోజు. అందువలన చక్రవర్తులతో కలుసుకోవటానికి వచ్చారు.

సదా నిశ్చింతాచక్రవర్తులకు, మజాల జీవితంలో మజాల దృశ్యాలను చూసే వారికి, సదా భాగ్యవంతుడైన బాబాతో పాటూ ఉండేవారికి, స్వరాజ్యాధికారులకు, హృదయ సింహాసనాధికారులకు, పదమాపద భాగ్యవాన్ పిల్లలకు బాప్‌దాదా ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సాక్షిస్థితి యొక్క అనుభవీగా ఏవిధంగా అవ్వాలి ...... 19-5-83

సర్వశక్తివంతుడు, సదా విశ్వ కళ్యాణకారి శివబాబా అన్నారు :-

ఈరోజు బాప్‌దాదా ఈ పాతప్రపంచం మరియు పాత రాజ్యం యొక్క ప్రపంచం, జడజడీభూతం అయిపోయిన ప్రపంచం యొక్క సమాచారాన్ని వింటున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు - నా పిల్లలు పాత ప్రపంచంలో ఎంత సహించవలసి వస్తుందో అని. ఆత్మకి


Created by Universal Document Converter